పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

- రాజకీయ ఒత్తిళ్లకు లొంగకూడదు
- దిశ సమావేశంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ
- పాల్గొన్న కలెక్టర్ విజయేందిర బోయి, ఆయా శాఖల అధికారులు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మే 27: కేంద్రం పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎలాంటి రాజకీయ జోక్యం, ఒత్తిళ్లకు లొంగకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి, పర్యవేక్షక కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంపీ అధ్యక్షత వహిస్తూ మాట్లాడారు. కేంద్రం నిధులతో వివిధ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చూడాలన్నారు. జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా పత్తిసాగు చేస్తారని, ప్రత్యామ్నాయ పంటల సాగు కింద భూసారం పెరిగేందుకు డిమాండ్ ఉన్న వేరుశెనగ పంటతో పల్లినూనె ఉత్పత్తికి ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు.

వ్యవసాయ, వైద్యారోగ్య, మార్కెటింగ్, విద్యా, విద్య సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ, పౌరసరఫరాల శాఖ, పశు సంవర్ధక, అటవీ, విద్యుత్, మహిళా శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖల్లో కేంద్రం అమలు చేస్తున్న వివిధ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. కేంద్రం నిధులతో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులతో వివిధ పథకాలు ఎలాంటి లోపాలు లేకుండా నిరుపేదలు, సన్న, చిన్నకారు రైతులకు ప్రయోజనం కలిగేలా పర్యవేక్షించి పకడ్బందీగా అమలు చేయాలన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు 50శాతం సబ్సిడీపై పంపిణీ చేయుటకు 252 యూనిట్‌లకు రూ.72.20లక్షల నిధులు కేంద్రం కేటాయించిందని, ఇందులో 13 రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు ఉన్నట్లు తెలిపారు. జనరల్ కేటగిరీకి రూ.53.65లక్షలు, ఎస్సీ కేటగిరీకి రూ.11.05లక్షలు, ఎస్టీ కేటగిరీకి రూ.6.48లక్షలకు పైగా కేటాయింపు చేశారని వ్యవసాయ శాఖ అధికారులు ఎంపీకి నివేదించగా పథకం అమలుకు చేపడుతున్న చర్యలు, దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. సమావేశంలో కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, ఆర్డీవో నవీన్, వ్యవసాయశాఖ ఏడీ వెంకటేశ్, డీఆర్డీవో నర్సింహులు, డీఎంహెచ్‌వో కృష్ణ, జిల్లా సహకార అధికారి శంకరాచారి, అటవీశాఖ అధికారి సత్యనారాయణ, గనుల శాఖ సహాయ సంచాలకుడు సంజయ్‌కుమార్, కలెక్టరేట్ ఏవో శంకర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి, పర్యవేక్షక కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అరుణ

బాలికలు చదువుల్లో రాణించాలి
- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


వర్షను శాలువా కప్పి అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, మే 27: అమ్మాయిలు చదువుల్లో రాణిస్తే భవిష్యత్‌లో ఉన్నత జీవితాన్ని పొందుతారని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తాటిపర్తికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటయ్య మనుమరాలు పిట్టల వర్ష పదో తరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాన్ని సాధించింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల మంగళవారం వర్షను పూలమాల, శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మే 27: కౌకుంట్ల మండలం ముచ్చింతలకు చెందిన గొల్ల చంద్రన్న పదిరోజుల కిందట విద్యుత్ ప్రమాదంలో మృతిచెందాడు. అలాగే బైని కృష్ణయ్య భార్య లక్ష్మి కూడా విద్యుత్ ప్రమాదంలో మృతి చెందింది. గ్రామానికి చెందిన రఘురాం మణెమ్మ, బొంతల రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆయా కుటుంబ సభ్యులను మంగళవారం కలిసి పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం కౌకుంట్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు గొల్ల వెంకటన్న తల్లి రాములమ్మ, సాలె చంద్రయ్య, తెలుగు చిన్నయ్య, బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తాం
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దమగ్నాపూర్‌లో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), మే 27: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. చింతకుంట మండలం దమగ్నాపూర్‌లో మంగళవారం చిన్న చింతకుంట, కౌకుంట్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమాలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.., పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి పథకం వరం లాంటిదని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు.

రాజాపూర్ తాసీల్దార్‌గా రాధాకృష్ణ

బాలానగర్ (రాజాపూల్), మే 27: రాజాపూల్ తాసీల్దార్‌గా రాధాకృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇక్కడ విధులు నిర్వహించిన విద్యాసాగర్‌రెడ్డి మహ్మదాబాద్‌కు బదిలీ కాగా, జోగుళాంబ గద్వాల జిల్లా నుంచి రాధాకృష్ణ ఇక్కడికి వచ్చారు.

గురుకుల నిర్మాణం పనులు ప్రారంభించాలి
- నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్
- మద్దూర్ మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన
- ఎస్‌డీఎఫ్ రోడ్లు, భూనేడు కళాశాల నిర్మాణం పరిశీలన

మద్దూరు మే 27: మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల భవనం నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ మద్దూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రూ.30కోట్లతో చేపట్టే ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల నిర్మాణానికి గుర్తించిన 3ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభం కాలేదని అధికారులను ప్రశ్నించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయానికి వెళ్లి భూ భారతి దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను పర్యవేక్షించారు. అంతకుముందు మద్దూర్ మండలంలో ఎస్‌డీఎఫ్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌తో కొనసాగుతున్న బండ గొరెడ–చెన్వార్ బీటీరోడ్డు, హైలెవల్ బ్రిడ్జి, బీటీ రెన్యూవల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు. ఆ తర్వాత మోమినాపూర్ నుంచి గనిమోనిబండ, అభంగా పూల్(నారాయణపేట మండలం)లింక్ బీటీరోడ్డు పనులు, అప్పిరెడ్డిపల్లి (మద్దూర్)నుంచి రేణివట్ల రాళ్లబావి బీటీరోడ్డు పనులను పరిశీలించి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. చివరగా రేణివట్ల నుంచి మోమినాపూర్ వరకు పూర్తయిన బీటీ రోడ్డును పరిశీలించారు. ఆయా రోడ్డు నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని పీఆర్ ఈఈ హీర్యానాయక్, ఏఈ విలోక్‌ను ఆదేశించారు. కొత్త బీటీరోడ్ల పనులతోపాటు రెన్యువల్ పనులను కూడా ప్రారంభించి వెంటనే పూర్తిచేయాలని సూచించారు. అనంతరం కొత్తపల్లి మండలంలోని భూనీడ్‌లో జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో రూ.6కోట్లతో నిర్మించే ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

పదోన్నతితో మరింత బాధ్యత: ఎస్సీ

పట్టీలు తొడుగుతున్న ఎస్సీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, మే 27: పదోన్నతి ఉత్సాహం తోపాటు బాధ్యతను పెంచుతుందని ఎస్సీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ ఆనంద్‌కుమార్ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. మంగళవారం ఎస్సీ కార్యాలయంలో ఎస్సీని మర్యాద పూర్వకంగా కలవగా ఎస్సీ ఆయనకు పట్టీలు తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహ పాల్గొన్నారు.

విద్యతోనే ప్రగతి సాధించవచ్చు: ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ఇంటర్ విద్యార్థినిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, మే 27: విద్యతోనే ప్రగతి సాధించవచ్చని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోషియేషన్(మెపా) నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముదిరాజుల అభినందన, సన్మాన నోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాలికలు ఉన్నత చదువులు చదవాలని, చదువు మధ్యలో ఆపొద్దన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువుకు పూర్తి సహకారం అందించాలన్నారు. మెపా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. డబ్బులు ఎంత సంపాదించినా స్థిరంగా ఉండవని, చదువు మాత్రం చిరస్థాయిగా మనతోనే ఉంటుందన్నారు. ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. రాష్ట్ర ముదిరాజ్ కమీషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. చదువులో ప్రతిభ చాటిన విద్యార్థులను మెపా సన్మానించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలన్నారు. అనంతరం పదో తరగతిలో 500పైగా, ఇంటర్ మొదటి సంవత్సరంలో 400పైగా, ద్వితీయ సంవత్సరంలో 900కు పైగా మార్కులు సాధించిన ముదిరాజ్ విద్యార్థులను శాలువాతో సన్మానించి మెమెంటో, ప్రశంసాపత్రాలు అందజేశారు. అదేవిధంగా నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు, పదోన్నతి పొందిన ఉద్యోగులను సన్మానించారు. అదేవిధంగా ముదిరాజ్ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, మెపా జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ నాయుడు, ఉపాధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు కాంతుకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ హన్మంతు, డీఈవో గోవిందరాజులు, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు పాల్గొన్నారు.

నిత్యజీవితంలో యోగ భాగం కావాలి
- డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

నారాయణపేట టౌన్, మే 27: ప్రతిఒక్కరూ యోగను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని డీఎం హెచ్‌వో జయచంద్రమోహన్ అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆశలు, ఏఎన్ఎంఎస్, యూపీహెచ్‌సీ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మన కుటుంబం ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే సమాజాన్ని ఆరోగ్యవంతంగా ఉంచడానికి ప్రయత్నించడంలో సఫలీకృతులం అవుతామన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో ప్రతిరోజూ ఉదయం 7గంటలకు యోగ క్లాసులు నిర్వహించబడతాయని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యాధికారి నర్సింహారావు, యోగ శిక్షకులు నర్సింహులు, పతాంజలి యోగ సమితి అధ్యక్షుడు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల నిర్బంధం
- కలెక్టరేట్ ముట్టడికి వెళ్లకుండా అక్రమ అరెస్టులు
- అడ్డగింతలతో ఉద్యమాలను ఆపలేరు
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్

జడ్చర్లటౌన్, మే 27: పెండింగ్ బిల్లుల కోసం పోరాటం చేస్తున్న మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు, నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్ అన్నారు. పెండింగ్ బిల్లుల చెల్లించాలని అన్ని కలెక్టరేట్లే వద్ద నిరసన కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు మంగళవారం మండలంలోని మాజీ సర్పంచులను కలెక్టరేట్‌కు వెళ్లకుండా జడ్చర్ల పోలీసులు అడ్డుకొని ముందస్తుగా ప్రణీల్‌చందర్, సుందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు మరి కొందరిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్భంధాలతో ఉద్యమాలను ఆపుతుందని మండిపడ్డారు. సర్పంచుల పదవీకాలం ముగిసి 15నెలల అవుతున్నా ఇంకా పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లించక పోవటం సిగ్గుచేటని విమర్శించారు. గ్రామాభివృద్ధికి అప్పులు చేసి పనులను చేపడితే బిల్లుల కోసం పోరాటం చేయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి పెండింగ్ బిల్లులను చెల్లించి సర్పంచులను ఆదుకోవాలని కోరారు.

జడ్చర్ల పోలీసుస్టేషన్‌లో మాజీ సర్పంచులు

సీసీకుంట: పోలీస్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

సర్పంచుల అక్రమ అరెస్ట్‌లు

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), మే 27: అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సచివాలయం ముట్టడికి వెళ్తున్న వివిధ గ్రామాల మాజీ సర్పంచులను మంగళవారం చిన్నచింతకుంట పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా చింతకుంట మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మోహన్ గౌడ్ మాట్లాడుతూ.., గ్రామాల్లో చేపట్టిన బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, ఏండ్ల తరబడి బిల్లుల కోసం ఎదురుచూసి కొంత మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు గుర్తు చేశారు.

పాతబజార్‌కు బస్సులొచ్చేలా చూడాలి

జడ్చర్ల టౌన్, మే 27: 167వ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా అంబేద్కర్ చౌరస్తాను తొలగింపుతో ఎదురుకానున్న ఇబ్బందుల దృష్ట్యా జడ్చర్ల అఖిలపక్షం నాయకులు మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అంబేద్కర్ చౌరస్తా డిజైన్ మార్పుతో పాతబజార్‌కు రహదారి సదుపాయం లేకుండా పోతుందని, తద్వారా ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు రాక పోకలు నిలిచిపోతాయని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అఖిలపక్షం నాయకులు ఎంపీని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి 8 రోజులు జైలు శిక్ష

మూసాపేట, మే 27: మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 8రోజులు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వేణు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని సంకలమద్దికి చెందిన వ్యక్తి జనవరి 10వ తేదీన మద్యం తాగి వాహనం నడుపుతుండగా డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడగా.. అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అతన్ని 27వ తేదీన కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 8రోజులపాటు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

వృద్ధుడు అదృశ్యం: కేసు నమోదు

బాలానగర్, మే 27: బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేతిరెడ్డిపల్లి పంచాయతీ గాలిగూడెంకు చెందిన వస్పుల రాములు అదృశ్యమైనట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. ఈనెల 22న సాయంత్రం 5గంటల ప్రాంతంలో బాలానగర్ వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన రాములు ఇంటికి తిరిగి రాలేదు. బంధువుల ఇండ్లల్లో ఎక్కడా ఆచూకీ తెలియక పోవడంతో మంగళవారం రాములు కుమారుడు భానుప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రాములుకు మతిస్థిమితం లేదని చెప్పారు.

ఈశ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

నారాయణపేట, మే 27: జిల్లాలో కొరియర్, హోమ్ సర్వీసెస్, ఫుడ్ డెలివరీ, ఏసీ టెక్నీషియన్స్, గ్రాఫిక్స్ డిజైనర్స్, వీడియో ఎడిటర్స్ తదితర విధులు నిర్వర్తించే వారు ఈశ్రమ్ పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కార్మికశాఖ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహేశ్‌కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, జొమాటో, స్విగ్గి వంటి సంస్థల్లో పనిచేసే వారిని ప్రభుత్వం కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తుందన్నారు. మిగతా వివరాలకు 14434 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

వృత్తినైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మహ్మదాబాద్, మే 27: వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల నంచర్ల ప్రిన్సిపాల్ రమ తెలిపారు. గురుకుల పాఠశాలలో 2017నుంచి ఇప్పటివరకు 10వ తరగతి వరకు ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి ఉన్నత చదువులు అభ్యసించలేని స్థితిలో ఉండి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులకు వివిధ రంగాల్లో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గురుకుల విద్యాసంస్థ ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో శిక్షణ తరగతులు 30రోజులపాటు ప్రతిరోజూ 3గంటలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 18నుంచి 25ఏండ్ల వయస్సుగల నంచర్ల గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివినవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హెచ్‌ఎంలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

మూసాపేట(అడ్డాకుల), మే 27: ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సంబంధించి ముందస్తుగానే పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసినట్లు అడ్డాకుల ఎంఈవో కురుమూర్తి తెలిపారు. అడ్డాకుల మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ పాఠశాలకు మంగళవారం అడ్డాకుల ఎమ్మార్సీలో ఆయా హెచ్‌ఎంలు పాఠ్య పుస్తకాలను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుకొనే విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, ఏకరూప దస్తువులు, ఉచిత భోజనం తదితర సేవలను అందచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్‌పీ చెన్నయ్య, ఐఆర్‌పీ శివశంకర్, మెసేంజర్ కృష్ణయ్య పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై దృష్టిసారించాలి

నారాయణపేట, మే 27: నేరాల నియంత్రణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని డీఎస్పీ లింగయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో మక్తల్, కోస్గి, మరికల్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్‌లో ఉన్న కేసులను తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. కేసుల ఛేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలన్నారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, వాహనాల తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రజలకు సీసీ కెమెరాల ప్రాధాన్యత వివరించి ఆయా ప్రాంతాల్లో స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సీఐలు రాంలాల్, సైదులు, ఎస్సైలు భాగ్యలక్ష్మీరెడ్డి, అశోక్‌బాబు, నవీద్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేర సమీక్షలో మాట్లాడుతున్న డీఎస్పీ లింగయ్య

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kurva Venkatappa S/o Kurva Bugappa, age years, Occ:Business, R/o H.No.5-59, Ravalpally Village, Kodangal Mandal, Vikarabad Dist. **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential Opne Plot, admeasuring 146.66 Sq.Yrds out of Sy.No.55/A, situated at Ravalpally Village, Kodangal Mandal, Vikarabad Dist., which is bounded as under: **East:** Seri & House of Javeed, **West:** Open Place, **North:** Yadgir to Hyderabad, **South:** Matoor Road.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mohammed Shabbir S/o Mohammed Khaja Pasha, aged 39 years, Occ: Business, R/o H.No.3-11-122, Veerannapet, Mahabubnagar **Applicant / Borrower,** Moha mmed Khaja Moinoddin S/o Mahammed Khaja Pasha, aged 36 years, Occ: Business R/o H.No.3-11-122, Veerannapet, Mahabubnagar **Co-Borrowers / Prop. Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్–2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్–2 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY

All that the part & parcel of residential house Plot No.38 extent 150 Sq.yards, in Sy.No.928/Loo/A, 928/A1, 928/oo/AA, 928/A2, 928/A1, 928/A2, 928/A5 & 928/A3 situated within the limits of Bandameedipally, Mahabubnagar. which is bounded as under: **East:** 25Ft Road, **West:** Plot No.40, **North:** Plot No.37, **South:** Plot No.39.

K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Althaf Pasha S/o S. Kareemulla, aged 34 years, Occ: Pvt. Employee, R/o H.No.5-3-68/b/10, Habeebnagar, Mahabubnagar **Applicant / Borrower / Prop. Holders** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్–2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస